సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
శుక్రవారం
18 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# వసివాడుతున్న బాల్యం



- బడికి దూరమవుతున్న బాల్యం
- కొరవడుతున్న పురోగతి
- చేష్టలుడిగిన కార్మిక శాఖ
- బాల కార్మికుల లెక్కలు తేల్చడంలో విఫలం
- నిర్వీర్యంగా మారిన బాల కార్మిక చట్టాలు

ఉమ్మడి గుంటూరు జిల్లా లో బాల కార్మికుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పొట్ట గడవటం కష్టమైన అనేకమంది తల్లిదండ్రులు పిల్లల్ని చదువులు మానేయించి కార్మికులుగా మార్చేస్తున్నారు. పలక, బలపం పట్టి ఉత్సాహంగా ఆటపాటలతో చదువుకోవాల్సిన చిన్నారులు పలుగు పారా ఎత్తి, తాపీ పట్టి, బొచ్చెలు మోస్తూ, రాళ్లు కొడుతూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారు. సగటు మనిషి జీవనం ముందుకు సాగటం కష్టమైన తరుణంలో కోట కూడు గడవక పిల్లల చేత వెట్టి చాకిరీ చేయించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బాల కార్మికులను గుర్తించి వారిని చదువు వైపు దృష్టి మరల్చటానికి ఆ శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బాల కార్మికుల హక్కులు, వారికోసం రూపొందించిన చట్టాలను అధికారులే నిర్వీర్యం చేస్తున్నారనటంలో ఎలాంటి సందేహం లేదు. వెట్టి చాకిరి చేయించుకుంటున్న యజమానులపై చర్యలు తీసుకోవడానికి కార్మిక శాఖ అధికారులు భయపడిపోతున్నారు......

**ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** బాలకార్మికులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పోతున్నారు. వారి కోసం రూపొందించిన చట్టాలు చతికిల పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా శ్రామిక శక్తిలో వేలమంది మంది బాలలు ఉన్నారు. ప్రతి 11 మంది పిల్లల్లో ఒకరు వెట్టి చాకిరీ చేస్తూ మగ్గిపోతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థకు అంతం లేకుండా పోయింది. బాలకార్మికుల సంఖ్యపై ప్రభుత్వం వద్ద ఎలాంటి గణాంకాలూ అందుబాటులో లేవని తెలుస్తోంది. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ సమస్యను పర్యవేక్షిస్తున్న జాతీయ బాలకార్మిక ప్రాజెక్టు (ఎన్‌సీఎల్‌పీ)కి సరైన నిధుల కేటాయింపులు లేకపోవడమే అందుకు కారణం. 2016లో సమగ్ర శిక్షా అభియాన్‌లో ఎన్‌సీఎల్‌పీని విలీనం చేసినప్పటి నుంచి బాలకార్మికులకు సంబంధించిన రికార్డులు లేవని, వాటికోసం తరవాతి జనగణన దాకా వేచి చూడాల్సిందేనని గత ఏడాది పార్లమెంటులో పార్లమెంటరీ స్థాయీ సంఘానికి కార్మిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీన్నిబట్టి బాల కార్మికుల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అవగతమవుతోంది. ప్రతి రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామం, వార్డు, వీధుల్లో పర్యటించి బాల కార్మికుల లెక్కలు తేల్చాల్సిన అధికార గణం ఇంకా నిద్రావస్థలోనే ఉండిపోయింది. బాలకార్మికుల గణాంకాల కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘం 14 మంత్రిత్వ శాఖలను సంప్రదించినా సరైన సమాచారం లభించలేదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో తెలుసుకోవచ్చు.. బాలకార్మికుల కోసం ఎన్‌సీఎల్‌పీ నెలకొల్పిన పాఠశాలలు సైతం మూడు, నాలుగేళ్లు పనిచేసి నిధుల కొరతతో మూతపడ్డాయి.

**చట్టాలున్నా ఫలితమేదీ?**

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్లో అయిదు నుంచి 14 ఏళ్ల మధ్య వయసులో వేలమంది బాలలు పనుల్లో

మిగతా 3లో..

## టిడిపి కార్యాలయంపై దాడి కేసులో
# సజ్జలను విచారించిన పోలీసులు

**కేసులపై కోర్టులో తేల్చుకుంటాం : సజ్జల రామకృష్ణారెడ్డి**

**దాడి ఘటన తనకు తెలియదు అనటం అశ్చర్యం కలిగించింది: మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావు**







**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో వైకాపా కీలకనేత సజ్జల రామకృష్ణారెడ్డి ని గురువారం మధ్యాహ్నం 1.40 నిమిషాల పాటు మంగళగిరి రూరల్ పోలీసులు విచారించారు. నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ, మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావులు విచారించారు. సజ్జలను విచారించేందుకు అనుమతించిన పోలీసులు న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డిని లోపలికి అనుమతించలేదు. దీనిపై పొన్నవోలు మంగళగిరి రూరల్ సిఐ సిహెచ్ వెంకటేశ్వర్లు తో వాగ్వివాదం చేశారు. మా ప్రభుత్వం రాగానే నీ సంగతి చూస్తాను అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐ అనుమతి లేదని సున్నితంగా తెలియచేయటంతో సుధాకరరెడ్డి వెనుదిరిగారు. సజ్జల వెంట వైకాపా నాయకులు మేరుగ నాగార్జున, లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు ఉన్నారు.

**టిడిపి దాడి ఘటనలో కేసులన్ని అక్రమమే : సజ్జల రామకృష్ణారెడ్డి**

పోలీసుల విచారణ అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలను టీడీపీ గాలికొదిలేసిందని

మిగతా 3లో..



## నా భర్త నిర్దోషి.. వదిలిపెట్టండి

### బోరుగడ్డ అనిల్ భార్య మౌనిక



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నా భర్త నిర్దోషి అని, తనను వదిలిపెట్టాలని మాజీ రిపబ్లికన్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బోరుగడ్డ అనిల్ కుమార్ భార్య మౌనిక డిమాండ్ చేశారు. బోరుగడ్డ అనిల్ కుమార్ ను గుంటూరు వేలాంగిణి నగర్ లో పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారని ఇంట్లో ఉన్న తన భర్తను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని భార్య మౌనిక విమర్శించింది. తన భర్తకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండానే ఇంట్లోకి చొరబడి తాళాలు పగులగొట్టి తీసుకెళ్లారని ఆమె ఆరోపించారు. తన భర్తను తీసుకువెళ్లి కొన్ని గంటలు అవుతున్నా పోలీసులు ఆచూకీ చెప్పడం లేదన్నారు. తన భర్త బోరుగడ్డ అనిల్ కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లినా పోలీసులు సమాధానం చెప్పలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త కోసం న్యాయ పోరాటం చేస్తానని ఆమె అన్నారు. తన భర్త ను తనకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నా అని మౌనిక ఒక వీడియో విడుదల చేశారు.

## హుండీ ఆదాయం 15,81,924 రూపాయలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామం లో గల శ్రీ మహంకాళి అమ్మ వారి ఆలయంలో భక్తులచే సమర్పించబడిన కానుకులను లెక్కించగా 15 లక్షల 81 వేల 924 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే .సునీల్ కుమార్ తెలిపారు .శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో గురువారం భక్తులు సమర్పించబడిన కానుకలను లెక్కించగా ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు .గత జూన్ మాసంలో హుండీ ఆదాయమును లెక్కించగా గతం కంటే మూడు లక్షల 71 వేల 457 రూపాయలు అధిక ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి కె. సునీల్ కుమార్ తెలిపారు .లెక్కింపు కార్యక్రమంలో సిహెచ్ వెంకట శ్రీనివాసులు ,ధర్మకర్త డి. రంగ ప్రసాద్ ,దేవస్థాన సిబ్బంది ,అర్చక స్వాములు ,స్వచ్ఛంద సేవా సంస్థలు ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం చేస్తున్న రాజేంద్రపై కేసు నమోదు

**తెనాలి క్రైమ్ న్యూస్:** విద్యుత్ చౌర్యం చేస్తున్న వ్యక్తిపై విజులెన్స్ అధికారులు కేసు నమోదు చేసి జరిమాన విధించినట్లు విజులెన్స్ ఏడిఈ ఎన్. ప్రసాద్ తెలిపారు.వివరాలలోకెళ్తే రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన ఉన్నం రాజేంద్ర ఆర్ అండ్ బి స్థలాన్ని ఆక్రమణ చేసి గుడిసె వేసి పండ్ల వ్యాపారాన్ని ఏర్పాటు చేశారు. గుడిసెలోకి మెయిన్ లైన్ నుంచి విద్యుత్ చౌర్యం చేస్తున్నాడు.విషయం తెలుసుకున్న విజులెన్స్ అధికారులు దాడులు చేసి కేసు నమోదు చేశారు.ఈయన దౌర్జన్యాలకు పాల్పడడం కొత్తేమి కాదు.గతంలో కొమ్మమూరి కాలువ కట్ట వద్ద కొంత భూమిని ఆక్రమించి చర్చి పాస్టర్ కి అప్పచెప్పి అతని వద్ద కొంత సొమ్ము తీసుకునాడు, అంతేకాకుండా ఆ స్థలాన్ని అడ్డు పెట్టుకుని అక్కడ నివసించే సంచార జాతుల కుటుంబాలకు చెందిన గర్భిణి మహిళను వేధింపులకు గురి చేసి ఆమెను అత్యాచారం చేయడానికి పాల్పడ్డాడు. నాటి ఎస్ఐ ప్రసన్న కుమార్ అతనిపై కేసు కూడా నమోదు చేశారు.ఇతను ఎక్కడ ఖాళీ స్థలాలు ఉంటే అక్కడ పాగా వేస్తాడు.అతనికి ఒక మాజీ రౌడీషీటర్ మద్దత్తుగా వస్తాడు.అదేవిధంగా ఇతను వేసినటువంటి గుడిసెల వలన పాదచారుల వాహనాలకు తప్పుకునే అవకాశం లేక పలు ప్రమాదాలకు గురి అవుతున్నారని,అంతేకాకుండా బీసీ కాలనీలో ఒక ప్లాటును ఆక్రమించుకుని అక్రమంగా ఇంటి పన్నును సృష్టించి నాదంటూ సంబంధిత అధికారులను మభ్యపెడుతున్నాడు. ఇలాంటి చర్యలకు పాల్పడే ఉన్నం రాజేంద్రపై ఆర్ అండ్ బి,రెవిన్యూ అధికారులు చొరవ తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## జాగృతి భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలి.కోన్నత పాఠశాల విద్యార్థునులకు కెలాక్స్ కంపెనీ ఉత్పత్తులు పంపిణీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని జాగృతి భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం దుగ్గిరాల బాలికోన్నత పాఠశాలలోని 450 మంది విద్యార్థు నులకు 25 మంది ఉపాధ్యాయులకు.కే లా.క్స్ కంపెనీ ఉత్పత్తులను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ దుగ్గిరాల మేనేజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు దుగ్గిరాల బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులకు ఉపాధ్యాయులకు కె లా. క్ష్ కంపెనీ ఉత్పత్తులను పంపిణీ చేసినందుకు పాఠశాల హెచ్ఎం శోభా దేవి ఉపాధ్యాయుల బృందం ధన్యవాదాలు తెలిపారు.

## చింతలపూడి గ్రామంలో ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న డిఓఎల్ఆర్ సెక్రటరీ మనోజ్ జోషి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలోని చింతలపూడి గ్రామంలో గురువారం డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా ల్యాండ్ రిసోర్స్ సెక్రెటరీ మనోజ్ జోషి పర్యటించారు. .ముందుగా గ్రామానికి వచ్చిన అధికారులకు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. తదనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు .అనంతరం ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోగా కళాశాల చైర్మన్ చందు రామారావు చందు విజయలక్ష్మి వచ్చిన అధికారులకు పుష్ప గుచ్చాలను అందించారు .తదుపరి కళాశాలలో ఏర్పాటుచేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగినటువంటి ఎగ్జిబిషన్ ను. తిలకించారు. గ్రామంలో జరిగిన రిసర్వే విధానము రైతులు పొందిన లబ్ధి రీ సర్వే. లో లోటుపాట్లు తదితర అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొదటి పేజ్ లో రీ సర్వే చేపట్టి పూర్తి చేయడం ,చింతలపూడి గ్రామంలో అధికారులు పాటించిన పద్ధతులను సర్వే కువినియోగించిన సాంకేతిక పరిజ్ఞానం ,రికార్డులు తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు అనుభవాలను , పంట భూమి రికార్డులకి ,పంట భూమి వ్య త్యాసాలను గురించి వివరించారు. రీసర్వే వల్ల రైతులకు లబ్ధి చేకూరిందని పాస్ పుస్తకాలు డాక్యుమెం.ట్లను పొందగలిగామని రైతులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ ఏ .భార్గవతేజ ,తెనాలి సబ్ కలెక్టర్ సంజ.నా సింహ ,సర్వే ఏడి నాగశే ఖర్ దుగ్గిరాల మండల తాసిల్దార్ సునీత ,ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు ,సర్పంచ్ రామకృష్ణ ,పంచాయతీ కార్యదర్శి మణికంఠ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని గ్రామాలలో 55 లక్షలతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండలంలోని పల్లె పండుగ వారోత్సవాలు లో భాగంగా గురువారం రేవేంద్రపాడు ,తుమ్మపూడి, చిలువూరు గ్రామాల్లో 55 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. అధికారులు కూటమి నాయకులు ఉపాధి హామీ నిధులతో చేపట్టే నిర్మాణ పనులకు టెంకాయలను కొట్టి అర్చకులు వేదమంత్రాలు నడుమ భూమి పూజ నిర్వహించారు .మూడు గ్రామాలకు 55 లక్షల రూపాయల వ్యయంతో డొంక రోడ్లు నిర్మాణ పనులు జరుపునున్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు ,ఇన్చార్జి ఎంపీపీ షేక్. జబీన్ , మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీ అనిత ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, గ్రామాల సర్పంచులు పలుకూరి మేరీ. మ్మ, చిలువూరు మాణిక్యం ,ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు, మరియ రోజమ్మ ,వాసిరెడ్డి లక్ష్మీదేవి గ్రామ అధ్యక్షులు ఇంటూరు శ్రీనివాసరావు ,తోటకూర సీతారామయ్య ,వాసిరెడ్డి శ్రీనివాసరావు , యేళ్ల జయలక్ష్మి ,ఎడ్ల రామారావు కేసంనేని శ్రీధర్, కే సం.నేని వాసు బాబు ,ఇజ్జ గాని వీర శంకర్ , నర్రా శ్రీనివాసరావు పార్టీ కార్యకర్తలు మహిళలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి అని, సాంప్రదాయ భారతీయ కవిత్వంలో వాల్మీకి మహర్షి కీర్తి చిరస్మరణీయమని తెలిపారు. అదే విధంగా రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని, ఈరోజుల్లో విద్య కు వున్న సౌకర్యాలు అప్పటిలో లేవని, ఆ రోజులలో ఆశ్రమాలలో జ్ఞానం నేర్చుకొని, భావితరాల వారికి ఆదర్శప్రాయముగా నిలిచారని జిల్లా ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ క్రైమ్ సుప్రజ, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏ ఆర్ డిఎస్పీ శాంత కుమార్, స్పెషల్ బ్రాంచ్ డి ఎస్ పి సీతారామయ్య, ఆర్ ఐలు శ్రీనివాసరావు, శివ రామ కృష్ణ, ఆర్ఎస్ఐలు ఇతర ముఖ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**మంగళగిరి మేజర్ న్యూస్:** వాల్మీకి బోయ మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా గురువారం మంగళగిరి మండలం యర్రబాలెం వాల్మీకి బోయ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జయంతి పురస్కరించుకుని వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు, అమరావతి వాల్మీకి బోయ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లబోతుల లక్ష్మయ్య, కామినేని సాంబశివరావు, జనసేన నాయకులు లేళ్ల సాయి నందన్, టిడిపి నాయకులు నీలం అంకరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అండగా నిల్చిన, ట్రైబల్స్ చారిటబుల్ ట్రస్ట్



**తెనాలి మేజర్ న్యూస్:** నిరాశ్రయులయిన కొలకలూరు గిరిజనులకు ట్రైబల్స్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంజలి రావూరి గురువారం బియ్యం,కూరగాయలు,ఆహారం,పొట్లాలనుపంపిణిచేశారు.భారీ వర్షాల కారణంగా కొలకలూరు కాలవకట్టవద్దగల వంతెన కింద జీవిస్తున్న నిరుపేదలైన గిరిజనులకు తక్షణసాయంగానిత్యావసరాలను అందజేసినట్లుగా ఆమె తెలిపా రు.కాలువకట్టపైన వేసుకున్న ప్లాస్టిక్ పరదాలు ఈదురుగాలులకు లేచిపోగా ప్రస్తుతం వంతెన కింద నివసిస్తు దయనీయ జీవితాలు గడుపుతున్నారని అంజలి వివరించారు.కాగా ప్రభుత్వం ఇలాంటి నిరాశ్రయులను గుర్తించి వసతి సౌకార్యం కల్పించవలసిందిగా ప్రభుత్వానికి మనవి చేశారు. పంపిణి కార్యక్రమంలో ట్రస్ట్ వాలెంటీర్ షేక్ షబ్బీర్, బొంత కృపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తి ప్రమాదవశాత్తు కింద పడటంతో వెనుక వస్తున్న చెత్త తరలింపు లారీ ఢీ కొంది. సంఘటనలో వేలంగి మాత నగర్కు చెందిన రవికుమార్ మృతి చెందారు. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం... గురువారం మధ్యాహ్నం అరండల్ పేట స్టేషన్ పరిధిలోని అమరావతి రోడ్డులో రవికుమార్ బైక్ పై వెళ్తున్నాడు. ఇతను నడుపు తున్న ద్విచక్రవాహనంను మరో వాహనం ఢీకొట్టడంతో అతను కింద పడిపోయాడు. అదే సమయంలో అటుగా వెళు న్న చెత్త లారీ రవి కుమార్ పై గా దూసుకుపోయింది. సంఘటనలో అతను అక్కడే మృతి చెందాడు. ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పశ్చిమ ట్రాఫిక్ విభాగం సిఐ సింగయ్య తెలిపారు. నగరపాలక సంస్థ చెత్త లారీలు, ట్రాక్టర్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని స్థానికులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఉదయం చెత్త సేకరణకు వచ్చిన సమయంలో కూడా ఇష్టానుసారంగా వాహనాలు నడుపుతున్నారని.. కొందరు మద్యం సేవించి వస్తున్నట్లుగా అనిపిస్తుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు డ్రైవర్ల వాలకం పై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# వసివాడుతున్న బాల్యం

(మొదటిపేజీ తరువాయి)

కొనసాగు తున్నట్లు తెలుస్తోంది. . అదే వయసు వారిలో అనేకమంది చదువు సంధ్య లేక బడి బయట ఉన్నారు. బాలకార్మిక శ్రామిక శక్తిలో 14-17 ఏళ్ల మధ్య వయసు వారు దాదాపు 48 శాతం ఉన్నారని ఇటీవల సేవ్ ది చిల్డ్రన్ సంస్థ లెక్కగట్టింది. వారిలో బాలికల కంటే బాలురే ఎక్కువగా ప్రమాదకర పనుల్లో కొనసాగుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80శాతం పిల్లలు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే నగరాలు, పెద్ద పట్టణాల్లో పనులు ఎక్కువగా లభిస్తున్నందువల్ల చిన్నారుల వలసలు కొనసాగుతున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం- పట్టణీకరణ ప్రాంతాల్లో అయిదు నుంచి 14 ఏళ్ల వయసులోని బాలకార్మికుల్లో 50 శాతం పెరుగుదల కనిపించింది. అయితే దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఉత్తరాదిలో బాలకార్మికుల సంఖ్య ఎక్కువగా ఉంది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం వంటి కారణాలతో బడి ఈడు పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడానికి తల్లిదండ్రులు వారిని పనులకు పంపిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబాల అప్పులు సైతం చిన్నారులను బాలకార్మికులుగా మార్చేస్తున్నాయి.

ఏదైనా పనిలో పిల్లలను నియమించడం 2016లో సవరించిన బాల, కౌమారదశ కార్మిక (నిషేధం- నియంత్రణ) చట్టం-1986 ప్రకారం గుర్తించదగిన క్రిమినల్ నేరం. కర్మాగారాల చట్టం-1948 ప్రకారం గనులు, పేలుడు, మండే పదార్థాల తయారీ సంస్థల్లో, ప్రమాదకర వృత్తుల జాబితాలో చేర్చిన పనుల్లో కౌమారదశలో ఉన్నవారిని నియమించకూడదు. ప్రమాదకర పరిశ్రమల్లో బాలకార్మికులను చేర్చుకోవడాన్ని రాజ్యాంగంలోని 24వ అధికరణ సైతం వ్యతిరేకించింది. దేశవ్యాప్తంగా బాలకార్మికుల్లో 55 శాతం వ్యవసాయ రంగంలో ఉన్నట్లు ఐఎల్ఓ వెల్లడించింది. 63 శాతం బాలకార్మికులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ తెలిపింది. వ్యవసాయేతర ప్రధాన రంగాలన్నింటా బాలకార్మికులు కనిపిస్తారు. 2014 డిసెంబరులో అమెరికా కార్మిక శాఖ బాలకార్మికుల ద్వారా ఉత్పత్తయిన వస్తువుల జాబితాను విడుదల చేసింది. వాటిలో 23 రకాలు భారత్‌లో రూపొందుతున్నట్లు వెల్లడించింది.

**సమష్టి కృషి అవసరం..** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలి. ఉచిత ప్రాథమిక విద్యను అందించడం ద్వారా బడి వయసు బాలలెవరూ విద్యకు, విజ్ఞానార్జనకు దూరం కాకుండా చర్యలు తీసుకోవడం తప్పనిసరి. అనాథలకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు జీవనోపాధి కోసం వారు బాల్యంలోనే పనులు చేయకుండా వారికి చేయూత అందించాలి. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడంలో సమాజమే కీలకంగా నిలుస్తోంది. పిల్లల జీవితాలను, సామాజిక పరిస్థితులను బాల కార్మిక వ్యవస్థ ఎలా ప్రభావితం చేస్తుందో తెలియకపోవడం వల్లనే అది ఇంకా ఉనికిని చాటుకొంటోంది. తక్కువ వేతనంతో ఎక్కువ సమయం పనిచేయించుకోవచ్చనే ఉద్దేశంతో యజమానులు పిల్లలను పనుల్లో నియమించుకుంటున్నారు. బాలకార్మికుల నిషేధ చట్టాల గురించి యజమానులకు తెలియజెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. ప్రభుత్వ విధులకు ప్రజల మద్దతు తోడైతే బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం పెద్ద కష్టం కాదు. బాలలే రేపటి దేశ భవిష్యత్తు అనే వాస్తవాన్ని సమాజానికి వివరించి దేశ సౌభాగ్యానికి పిల్లల చదువు, వారి సరైన ఎదుగుదల అత్యంత కీలకమని అర్థమయ్యేలా చేయాలి.

**కొరవడుతున్న పురోగతి..** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఉన్న అవకాశాలను గుర్తించేందుకు 1979లో గురుపాదస్వామి కమిటీని కేంద్రం నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1986లో బాలకార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టం తెచ్చారు. ప్రమాదకర వృత్తుల్లో పనిచేస్తున్నవారి పునరావాసంపై దృష్టి సారించేందుకు 1987లో జాతీయ విధానాన్ని రూపొందించారు. 1988 నుంచి కార్మిక, ఉపాధి కల్పనా మంత్రిత్వ శాఖ బాలకార్మికుల పునరావాసానికి పెద్ద సంఖ్యలో పథకాలను అమలు చేసింది. పలు స్వచ్ఛంద సంస్థలు బాలల విద్య, ఇతర వసతుల కల్పనకు కృషిచేసినా ఫలితం దక్కలేదు. బాలకార్మికుల సమస్యను ఎదుర్కోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నా పేదరికం, నిరక్షరాస్యత వంటి కారణాల వల్ల పురోగతి కొరవడుతోంది.

**బడికి దూరం..** పేదరికం, ప్రభుత్వ అరకొర విద్యా సదుపాయాలు బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి కారణాలని బీబీసీ నివేదిక నిర్ధారించింది. బాలురతో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో బాలికలు చదువుకు దూరమై, ఇంటి పనుల్లో నిమగ్నమవుతున్నారని యునిసెఫ్ గుర్తించింది. పాఠశాల అందుబాటులో ఉన్నా విద్యావ్యయం భరించలేకపోవడం, బడుల్లో ఎదురయ్యే వేధింపులు, లింగ దుర్విచక్షణ వంటి కారణాలతో ఎక్కువ మంది బాలికలు చదువును మధ్యలోనే వదిలేస్తున్నారు. పిల్లల సంపాదన కుటుంబ మనుగడకు కీలకమని తల్లిదండ్రులు భావించడమూ పిల్లలు బడికి దూరంకావడానికి ఒక కారణం. కొన్ని కుటుంబాల మొత్తం ఆదాయంలో 25 నుంచి 40శాతందాకా పిల్లల ద్వారానే సమకూరుతున్నట్లు అంచనా.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పెద్దల బీసీజీ వ్యాక్సిన్ వేయాలి

### డీహెచ్ఎంఎస్ డాక్టర్ కే విజయలక్ష్మి

**తెనాలి, మెడికల్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి పెద్దల బీసీజీ వ్యాక్సిన్ వేయాలని జిల్లా వైద్యాధికారిణి (డీ హెచ్ ఎం ఎస్) డాక్టర్ కే విజయలక్ష్మి అన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోమ, గురువారాల్లో జరుగుతున్న బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం తెనాలి 37 వార్డ్ సచివాలయంలో నిర్వహించినట్లు చెప్పారు. జిల్లా ఇన్చార్జి ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి లక్ష్మానాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీజీ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించి పెద్దవారి టీకా వేయాలని సూచించారు. తెనాలి టీ బీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ ఇది కరోనా వ్యాక్సిన్ కాదని, గత 100 సంవత్సరాలుగా పుట్టగానే చిన్న పిల్లలకు వేసే టీ కా అన్నారు. తెనాలి టీ బి యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు అపోహలు వదిలి అర్హులైన ప్రతి ఒక్కరూ బీసీజి టీకా వేయించుకుని తెనాలిని క్షయలేని



పట్టణం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కే తిరుపతమ్మ, ఆశా వర్కర్ కే విజయ కుమారి సిబ్బంది పాల్గొన్నారు

## బోరుగడ్డ అనిల్ ని అరెస్టు చేశాం... గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బోరుగడ్డ అనిల్ కుమార్ ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వైయస్సార్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత అనిల్ కుమార్ టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనేక ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఇష్టానుసారం మాట్లాడేవారు. వారిని నిందిస్తూ... అవమానపరుస్తూ అనేక పోస్టులు పెట్టేవారు. అనిల్ పై ఇప్పటివరకు 17 కేసులు ఉన్నాయి. వాటిల్లో 15 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి. 2021 లో రూ.50 లక్షల డిమాండ్ చేసి కత్తి చూపి బెదిరించిన కేసు లో అరెస్టు చేశాం. 2019 లో అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో అనిల్ పై రౌడి షీట్ ఓపెన్ చేశారు.

**గుంటూరు లో అనిల్ పై 8 కేసులు ఉన్నాయి.**

వాటిల్లో 4 కేసులు విచారణ ప్రక్రియ లో వున్నాయి. 4 కేసులో పిటి వారెంట్ ఇవ్వడం జరిగింది. కోర్టు 14 రోజులు రిమాండ్ విధించడంతో అనిల్ కుమార్ ను రాజమండ్రిసెంట్రల్ జైలుకు పంపుతున్నట్లు ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాను ప్రతి ఒక్కరూ అవసరం మేర జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసులో సజ్జలను విచారించిన పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వైసీపీ శ్రేణులను భయ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో కేసులన్నీ అక్రమమే అన్నారు. ఘటన జరిగినప్పుడు నేను అక్కడ లేను, బద్వేల్‌లో ఉన్నానని తెలిపారు. అక్రమ కేసులతో ఎయిర్‌పోర్ట్‌లో కూడా వైసీపీ నేతలను ఆపుతున్నారు. ప్రజలు పాలించమని అధికారాన్ని ఇస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. పాలనను గాలికొదిలేసి.. దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వైసీపీ శ్రేణులను భయపెట్టాలని చూస్తున్నారు. ఈ కేసులు వైసీపీ నేతల్లో ధైర్యాన్ని మరింత పెంచుతాయి అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. దాడి కేసులో నిందితులు చెప్పిన అధారంగా అంటూ కేసులో వైసిపి నేతల పేర్లు పెడుతున్నారని, ఘటనకు ముందు టిడిపి నేత పట్టాభి మాట్లాడిన మాటాలకు కొందరు ఘటనకు పాల్పాడి ఉంటారని అన్నారు. ప్రతిపక్షం లేకుండా చేయాలనే ఆలోచన సిఎం చంద్రబాబు చేస్తున్నారని అది అశాంభవం అన్నారు. పోలీసులు ఎవరో చెప్పారని కల్పిత కథలు (వాంగ్మూలం) రాసుకుంటున్నారని, సృష్టిస్తున్నారని ఆరోపించారు. వాస్తవికంగా విచారణ జరగటం లేదన్నారు. దాడిలో పాల్గొన్న వారు ఇతరుల పేర్లు తెలిపారా లేక పోలీసులు కల్పిస్తున్నారా అనేది కోర్టులో తేలాల్సిఉంది.

**దాడి ఘటన తనకు తెలియదు అనటం అశ్చర్యం కలిగించింది: మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావు**

టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి ఘటన గత ప్రభుత్వ సలహదారులు సజ్జల రామ కృష్ణారెడ్డి తనకు తెలియదు అనటం అశ్చర్యం కలిగిందని మంగళగిరి రూరల్ సిఐ వై శ్రీనివాసరావు అన్నారు. టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఎ 120 గా ఉన్న సజ్జల పాత్రపై ఆధారాలు ఉన్నాయని అన్నారు. పోలీసుల విచారణ కు సహాకరించాలేదని, దాడికి నాకు సంబంధం లేదని తెలిపారని, సెల్ ఫోన్ ఇచ్చేందుకు నిరాకరించారని సిఐ తెలిపారు. 27 జూన్ 2024 నుండి కేసు దర్యాప్తు చేస్తున్నామని, సిసి పుటేజ్, నిందితులు, ప్రత్యక్ష సాక్షులు సమాచారం మేరకు 120 మందిని నిందితులుగా గుర్తించటం జరిగిందన్నారు. 28 మందిని ఆరెస్ట్ చేశామని, గుర్తించిన కొంత మంది నిందితులు జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు లో ఇంటీరియ్ ప్రోటెక్షన్ తీసుకుని ఉన్నారని అందువలన అరెస్ట్ ల పర్వం పూర్తికాలేదన్నారు. దీని వలన విచారణ ఆలస్యం అవుతుందని, అందరిని ఆరెస్ట్ చేస్తే చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉందేదన్నారు. ప్రముఖ వ్యక్తులు కేసులో నిందితులు ఉన్న నేపథ్యంలో దర్యాప్తుకు పై స్ధాయి అధికారులు విచారణ చేపేందుకు కేసు సిఐడికి ప్రభుత్వం అప్పగించిందన్నారు. టెక్నికల్ పక్రియ ఆలస్యం అవుతున్న నేపథ్యంలో విచారణ పోలీసు శాఖ కోనసాగిస్తుందన్నారు. పక్రియ పూర్తికాగానే సిఐడి కికేసు ను అప్పగిస్తామని సిఐ వై శ్రీనివాసరావు తెలిపారు.

## భోగి నిశ్చత్తార్ధ వేడుకలో నారా లోకేష్ దంపతులు



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి పట్టణ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్ వివాహ నిశ్చ త్తార్ధ వేడుక గురువారం మంగళగిరి బైపాస్ రోడ్డు సికే కన్వేన్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ బ్రహ్మణి దంపతులు హాజరై భోగి వినోద్ శ్రవ్యలను అశీర్వదించారు. కార్యక్రమంలో ఏపి పద్మశాలి వేల్పేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టిడిపి నాయకులు పోతి నేని శ్రీనివాసరావు, ఆకుల ఉమామహేశ్వరరావు, తమ్మిశెట్టి జానకీదేవి, జావ్వది కిరణ్ చంద్, పడవల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్‌లో వాల్మీకి జయంతి వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్:** మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఈ రోజు గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం నందు వాల్మీకి జయంతి వేడుకలు, జెడ్పీ సీఈవో శ్రీ జ్యోతి బస్సు గారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి కత్తెర హెనీ క్రిస్టినా గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ క్రిస్టినా గారు, మొదట వాల్మీకి గారి చిత్ర పటానికి పూలమాల వేశారు, అనంతరం మాట్లాడుతూ ఆదికావ్యాన్ని అందించిన ఆదికవి, భారతీయ సంస్కృతిలో ఎప్పటికీ అస్తమించని రవి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లు అనుసంధానం

**గుంటూరు, మెడికల్ మేజర్ న్యూస్:** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనాల్లో వచ్చే రోగులకు సత్వరమే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. 108 వాహనాల్లో వచ్చే రోగులకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త ల పై పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాల 108 కో ఆర్డినేటర్లు, ఈ సి జి టెక్నిషియన్లు, సి యం ఓ, ఆర్ యం ఓ ల తో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎక్కడ ప్రమాదం జరిగిన గాయపడిన వారి అత్యవసర చికిత్స కోసం 108 వాహనాల్లో వచ్చే రోగులకు వైద్య సేవల్లో ఆలస్యం జరగకుండా ఉండేవిధంగా ప్రణాళిక లను రూపొందిస్తే ప్రభుత్వ ఆశయాలను నెరవేర్చందుకు అవకాశం కలుగుతుందన్నారు. రోగులను బ్రతికించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొట్లాది రూపాయలను ఖర్చు పెడుతోందని ఆయన చెప్పారు. ప్రమాదం లో ఉన్న రోగులను బ్రతికించడం అందరి కి బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన చెప్పారు. అందుకు 108 వాహన వైద్య సిబ్బంది ఆసుపత్రి లోని సి యం ఓ, ఆర్ యం ఓ లకు సమాచారం అందించగలిగితే వెంటనే వెంటిలేటర్ సాకార్యం తో పాటు అన్నీ విభాగల వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు. దానివల్ల రోగులకు ఆలస్యం జరగకుండా వెంటనే వైద్య సేవలు అందించేందుకు వీలు కలుగుతుందని ఆయన అన్నారు. వాట్స్ అప్ గ్రూప్ రూపొందించి అందులో సి యం ఓ, ఆర్ యం ఓ లు, తో పాటు తనను కూడా జత చేయాలని ఆయన సూచించారు. దీనివల్ల సమాచారం తెలిసిన వెంటనే ప్రతి ఒక్కరూ అప్రమత్తమై రోగిని కాపాడేందుకు ఉపయోగ పడుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్, యం టి కృష్ణ బాబు, డాక్టర్ నరసింహం, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, శాసనసభ్యులు నసీర్ అహ్మద్ ఆసుపత్రి అభివృద్ధి కోసం సూచనలు ఇస్తున్నారని ఆయన వివరించారు.

# పల్నాడు ప్రజల చిరకాల కోరికలు నెరవేర్చిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

## నాడు వరికపుడిశెల ప్రాజెక్ట్ , నేడు కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి నిధులు మంజూరు

**కారంపూడి, మేజర్ న్యూస్ :** ఒకప్పుడు పల్నాడు అనగానే ముందుగా గుర్తొచ్చేది ఫ్యాక్షనిజం ఆ తరువాత అభివృద్ధికి నోచుకోని ప్రాంతంగా పల్నాడును భావిస్తారు. ముఖ్యంగా నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. నరసరావుపేట పార్లమెంట్ బరిలో నాటి ముఖ్యమంత్రులు కాసు. బ్రహ్మానందరెడ్డి, నెదురుమల్లి. జనార్దన్ రెడ్డి, కొణిజేటీ రోశయ్య సైతం ప్రాతినిధ్యం వహించిన ప్రాంతం నరసరావుపేట. అలాంటి నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గానికి అభివృద్ధి వైపు పరుగులు పెట్టించేందుకు విద్యావేత్త లావు. శ్రీకృష్ణదేవరాయలు ఇక్కడ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసి వరుసగా రెండు సార్లు విజయం సాధించారు. శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైన నాటి నుంచి పల్నాడు ప్రాంతం అభివృద్ధి వైపు పరుగులు తీసిందని చెప్పవచ్చు. ముఖ్యంగా నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని వెనుకబడ్డ ప్రాంతం మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించాలానే ఉద్దేశంతో వరికపుడిశెల ప్రాజెక్ట్ కు నిధులు మంజూరు చేయించి ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు తీసుకోచ్చిన ఘనత ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు కే దక్కుతుంది. నిత్యం పార్లమెంట్ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తూన్న ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలును పల్నాడు ప్రాంత ప్రజల అభివృద్ధి ప్రదాతగా భావిస్తారు. ఇటీవల కాలంలో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని





అద్వాన్నంగా ఉన్న పొలాల రహదారులు లావు. శ్రీకృష్ణదేవరాయలు కృషితో నేడు ప్రగతి బాటలుగా నిలిచాయి. పిడుగురాళ్ల నుండి గుంటూరు వెళ్లాలంటే వాహనదారులు బిక్కుబిక్కు మంటూ వెళ్ళవలసిన పరిస్థితి. సింగల్ రోడ్డు కావడంతో ఈ మార్గంలో ప్రయాణించేవారు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయంభయంగా ప్రయాణించవలసిన పరిస్థితి. కొండమోడు నుంచి పేరేచర్ల వరకు జాతీయ రహదారి ఏర్పాటు చేయాలనీ గతంలో పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన కోనిజేటీ. రోశయ్య, నెదురుమల్లి. జనార్దన్ రెడ్డి, మోదుగుల. వేణుగోపాలరెడ్డి అనేక ప్రయత్నాలు చేసినప్పటికి కార్యరూపం దల్చలేదు. అప్పటి నుండి అనేకమంది ప్రజాప్రతినిధులు ఈ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం దక్కలేదు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి ఈ రోడ్డు సమస్యను అయన దృష్టికి తీసుకెళ్లడంతో హుటాహుటిన ఢిల్లీలోని పెద్దలతో మాట్లాడి 881.61 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధుల మంజూరుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రవాణా మంత్రి నితీష్ గడ్కరి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు కు పల్నాడు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పల్నాడు ప్రజల చిరకల కోరిక ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు ద్వారా నెరవేరిందని చెప్పవచ్చు. అంతేకాకుండా మాచర్ల నియోజకవర్గంలో నూతన రోడ్ల నిర్మాణానికి సిఆర్ఎఫ్ నిధుల ద్వారా 120 కోట్లు ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు మంజూరు చేయించారు. త్వరలోనే అద్వాన్న స్థితిలో ఉన్న పల్నాడు రోడ్ల రూపురేకలు మారబోతున్నాయని చెప్పవచ్చు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమలను నిర్వహిస్తూ వెనుకబడ్డ పల్నాడు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తు పల్నాడు ప్రజల మన్ననలు పొందుతున్నారు నరసరావుపేట ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు.

## వాల్మీకి జయంతికి ఎమ్మెల్యే కన్నా ఘన నివాళులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మూల రామాయణ రచయిత, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా పట్టణంలోని వాల్మీకి నగర్లో ఉన్న విగ్రహానికి శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, జనసేన నేత బొర్రా అప్పారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని లోకానికి చాటిన ఆ మహా పురుషుని జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆదర్శ జీవితాన్ని గడపడానికి మానవులు ఆచరించాల్సిన ధర్మాలన్నిటినీ శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందుపరచిన ఆదికవి వాల్మీకి జయంతిని సాంస్కృతిక ఉత్సవంగా జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి పూల్ క్యాంపస్ డ్రైవ్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కేసనపల్లిలో గల ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో గురువారం దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్ వారి పూల్ క్యాంపస్ డ్రైవ్ ను కళాశాలలో నిర్వహించామని చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థులు ట్రైనీ సూపర్వైజర్ మరియు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ గా అర్హత పొందుతారని తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికల్లో సుమారుగా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాద రావు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం మూడు లక్షలు ఉంటుందన్నారు. వివాహం కానీ పురుషులకు ఉచిత వసతి, యూనిఫాంతో పాటు అర్హులైన వారికి పి యఫ్, ఈ యస్ ఐ ఇవ్వబడుతుందని చెప్పారు. భోజన ఖర్చులో రాయితి కూడ ఉంటుందన్నారు. ఈ ప్రాంగణ ఎంపికలు ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో జరిగాయని తెలియజేశారు.

## కె-రిడ్జ్ స్కూల్లో కంటి పరీక్షా శిబిరం విజయవంతం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలో గల కె-రిడ్జ్ స్కూల్లో గురువారం మాక్స్ విజన్ డాక్టర్ చెంచురెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి చెకప్ విజయవంతంగా జరిగింది. ఈ కంటి చెకప్ కార్యక్ర మంలో అన్ని తరగతి చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బర్నబాస్ తెలిపారు. ఈ సందర్భంగా అయన చిన్నారులకు దగ్గరుండి ఈ కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశ్యము గురించి వివరించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ నాతని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నర్సయ్య, స్కూల్ ఇన్చార్జి కోట బాపూజీ, స్కూల్ అకాడమీ కోఆర్డినేటర్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరంగా పట్టభద్రుల ఓటరు నమోదు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎన్జీవో కాలనీలో శ్రీ అభయ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఎదురుగా గత కొన్ని రోజులనుండి నిరంతరంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఓటరు నమోదు పక్రియలో ఓటు నమోదు కానీ పట్టభద్రులు తమ ఓటు హక్కుక్కు దరఖాస్తులు అందజేస్తున్నారు.

## ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని జంగాలపల్లి, త్రిపురాపురం, మారెళ్ళ వారి పాలెం, అప్పాపురం గ్రామాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే సిమెంట్ రోడ్లు సైడ్ కాలవల పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కూచిపూడి చిన్న వెంకటేశ్వర్లు, గొట్టం బ్రహ్మారెడ్డి, దాసరి రవీంద్ర, ఇన్చార్జి ఈవోపీఆర్డి ప్రభాకర్ రావు, ఏపీవో ఆంజనేయరాజు పంచాయతీరాజ్ ఏఈ అల్లా బక్షు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సందీప్ శాండిల్, చెన్నారావు, మల్లికార్జున రావు, జానీ భాష టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కర్ రెడ్డి, సతీష్,నాయకులు అనుమోలు సుబ్బారెడ్డి, సక్కా బుల్లేశ్వర రెడ్డి,నాగాసుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ గ్రామసభలు : తహసీల్దార్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలంలో ఈ నెల 18 నుండి వచ్చే నెల1 వరకు రెవెన్యూ గ్రామసభలు జరుగుతాయని తహశీల్దార్ బి.నిర్మల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ గ్రామసభలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 18న ముత్తనపల్లి, 19న అన్నవరప్పాడు, 22న ఆరేపల్లి, 23న అలవాల, 24న నల్లగార్లపాడు, 25న దాసరిపాలెం, 26న మాచవరం, 28న సంతగుడిపాడు, 29న తురుమెళ్ళ, 30న అన్నవరం, 1న రొంపిచర్ల రెవెన్యూ గ్రామాలలో గ్రామసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ గ్రామసభలలో రైతులు పొలాలకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకములు, వెబ్ ల్యాండ్, కొలతలు తదితర సమస్యలపై ధరఖాస్తు చేసుకుంటే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ రెవెన్యూ గ్రామ సభలలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# మూడు గ్రామాలలో పల్లె పండుగ : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం మాచవరం, కొత్తపల్లి, కర్లకుంట గ్రామలలో గురువారం పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో చేపట్టవలసిన సీసీ రోడ్డులు మరియు సైడ్ కాలువలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొబ్బరి కాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. అంతర్గత రహదారులను



సిసి రహదారులుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పల్లెల ప్రగతికి కృషి చేస్తోందన్నారు. పంచాయతీల పరిధిలో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి పనులు ప్రారంభించటం కూటమి ప్రభుత్వానికే సాధ్యం మని తెలిపారు. ఈకార్యక్రమంలో గోనుగుంట్ల కోటేశ్వరరావు,



రంగిశెట్టి రామకృష్ణ, పులుకూరి జగ్గయ్య, కుంపటి రవి, మొండితోక రామారావు, శాఖమూరి రామూర్తి, గాడిపర్తి సురేష్, వడ్లమూడి కిషోర్, కూరపాటి శ్రీనివాసరావు, లింగ అనంతరామయ్య, అంకమ్మ చౌదరి, మండలం టీడీపీ కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన సీఎం నారా చంద్రబాబు నాటకోత్సవాలు

## జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే అరవిందబాబు





**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడి ప్రేరణ ఆశయాలతో పాటు స్వర్గీయ నందమూరి తారక రాముని దివ్య ఆశీస్సులతో కనుమరుగవుతున్న కళలకు జీవం పోస్తూ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి, అభినయ థియేటర్ ట్రస్ట్, ఠాగూర్ మెమోరియల్ ట్రస్ట్, యశోద ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుంటూరులోని విజ్ఞాన మందిరంలో గురువారం "నారా చంద్రబాబు నాయుడు నాట కోత్సవాలు" ఘనంగా ప్రారంభ మయ్యాయి. మూడు రోజులపాటు అనగా 16,17,18 తేదీలలో "నారాచంద్రబాబు నాయుడు నాటకోత్సవాలు" జరగనున్నాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు జ్యోతి ప్రజ్వలన చేసి నాటకాలను ప్రారంభించి అభినయ ట్రస్ట్ యొక్క 71వ నాటకోత్సవాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శార్వాణి గిరిజన సాంస్కృతిక సంఘం (శ్రీకాకుళం)వారి "కొత్త పరిమళం " నాటిక, కెజీఆర్ కల్చరల్ అసోసియేషన్ (సికింద్రాబాద్) వారి "సాహితీ సూక్తం" నేటి సమాజ పోకడల నడుమ ప్రజలను జాగృతం. చేసేందుకు అద్భుతంగా ప్రదర్శన చేసిన తీరు చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భారతీ విద్యా భవన్ కార్యదర్శి పి.రామచంద్ర రాజ, టిడిపి అధికార ప్రతినిధి దామచర్ల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దె లక్ష్మి(కనుమూరి లక్ష్మి), పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, గుంటూరు టిడిపి కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య, సింగం లక్ష్మినారాయణ, ప్రముఖ వ్యాపార వేత్త నాగాళ్ల తిరుపతయ్య, అభినయ ట్రస్ట్ సలహాదారులు జొన్నలగడ్డ శ్రీనివాస్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అభినయ శ్రీనివాస్ గద్దె, గుంటుపల్లి కృష్ణారావు, గుంటుపల్లి రమణ బాబు, గద్దె లక్ష్మి శ్రీనివాస్, క్రోసూరి సుబ్బారావు నిర్వహించారు.

## నేటి నుంచి రెవెన్యూ గ్రామసభలు : ఆర్డీవో



**ఈపూరు మేజర్ న్యూస్ :** రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ నెల నేటి నుంచి రెవిన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు రెవెన్యూ కార్యాల యాన్ని గురువారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా వీఆర్వోలతో,గ్రామ సర్వేలతో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు చేశారు.మ్యుటేషన్ విషయంలో ఆలస్యం జరగకుండా చూడాలని ఏమైనా పెండింగ్ ఉన్నట్లయితే సంబంధిత అర్జీలను తెలియజేసి దాన్ని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అదేవిధంగా రీ సర్వేలో పారదర్శకత పాటించాలన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మ్యుటేషన్ విషయంలో ఫీల్డ్ వెరిఫికేషన్ తప్పనిసరిగా జరిపించాలని అలాకాకుండా రిజెక్ట్ చేయవద్దని అధికారులకు శూచించామన్నారు.అంగలూరు గ్రామంలో ఉత్తరాది మఠానికి చెందిన 1254.22 ఎకరాల భూములకు త్వరలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉత్తరాది మఠం వారితో చర్చలు జరిపి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈనెల 18వ తేదీ నుంచి రీసర్వే జరిగిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలంలోని బొమ్మరాజుపల్లి, గుండేపల్లి, చట్టాపురం, వనికుంట, ఈపూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామని తెపలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ నళిని, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యస్మరణీయులు వాల్మీకి మహర్షి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** మానవ చరిత్ర ఉన్నంతకాలం మరిచిపోలేని నిత్య స్మరణీయులు వాల్మీకి మహర్షి అని కొనియాడారు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. శ్రీమద్ వాల్మీకి రామాయణ మహాకావ్యం రూపంలో ఇంటింటా ఆయనను స్మరించుకుంటునే ఉంటారని తెలిపారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాళు లర్పించారు. చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పెరిగా అన్నదానికంటే, ఎలా ఉండాలని, ఎలా జీవి తాన్ని సాగించాలని అనుకుంటామో, అది సాధిస్తే ఎలా చిరస్థాయిగ నిలిచిపోతామో వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరు జీవితలక్ష్యాలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్వగుణ ధర్మంతో బోయవాడిగా పుట్టి మహర్షిగా రూపాంతరం చెందడమే కాకుండా ఆదికవిగా గౌరవించబడ్డారని వివరించారు. రామాయణాన్ని మహాకావ్యంగా మలిచి భారతదేశ కుటుంబ వ్యవస్థ విధానాన్ని మహాగ్రంథంగా ఆవిష్కరించిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. అన్నదమ్ముల వాత్సల్యం, ప్రేమ, పితృవాక్కు పరిపాలకునిగా శ్రీరాముని చరిత్ర భారతదేశానికే కాక ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. దీనిని భావితరాలకు తెలియజేసే ఉద్దేశంతో వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతుందన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ : ఎమ్మెల్యే కన్నా




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మళ్లీ పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, గ్రామాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాలు చేస్తున్నానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.గురువారం పల్లె పండుగ - ప్రగతికి అండగా వారోత్సవాలలో భాగంగా నకరికల్లు మండలంలోని రూపేనగుంట్ల గ్రామంలో రూ.10 లక్షలు, దేచవరం గ్రామంలో రూ.10 లక్షలు, కండ్ల గుంటలో రూ. 8 లక్షలు, చీమల మర్రిలో రూ.8 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లకు, రూ.2 లక్షల రూపాయల విలువైన రెండు గోకులం షెడ్స్ కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలలో, మేకలలో నట్టల నివారణ కొరకు మందులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో సత్తెనపల్లి నియోజకవర్గంలోని గ్రామాలలో సీసీ రోడ్లు పూర్తి చేస్తామన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చి తీరుతామని, పేదలకు, రైతులకు, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టేశాడని విమర్శించారు. ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ మన పల్లెలు అభివృద్ధి బాట పడుతున్నా యంన్నారు. గ్రామసభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించిన పనులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 29వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని పల్నాడు ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిబాబా రాజు అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా ఆరోగ్యశ్రీ సిబ్బంది జీవితాల్లో మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేదని చెప్పారు. ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ) పథకాన్ని ఇన్సురెన్స్ విధానంలోకి మార్పు చేసినా పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ సిబ్బందికి న్యాయం జరగడం లేదని తెలిపారు. అందరికీ 17 సంవత్సరాల సర్వీసును పరిగణనలోకి తీసుకుని కాంట్రాక్టులో క్యాడర్ కల్పించి సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తూ ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మరణించిన సిబ్బందికి 15 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు. పదవీ విరమణ పొందిన, పొందబోతున్న సిబ్బందికి 10 లక్షల రూపాయలు గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పట్టభద్రులుగా ఓటు నమోదు కండి : లగడపాటి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ 2025 మార్చిలో జరిగే ఎన్నికల్లో భాగంగా పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లోని రావిపాడు రోడ్డులో గల ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వతంత్ర అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్ విలేకరుల సమావేశమును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా నవంబర్ ఆరవ తేదీ లోపు పట్టభద్రులు అందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. గత పాలక ప్రభుత్వాలు శాసనమండలి ఏర్పడినప్పటి నుంచి పట్టబద్రుల సమస్యలను పరిష్కరించ లేదన్నారు. ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించ లేదని చెప్పారు. నరసరావుపేట నియోజకవర్గం పట్టభద్రుల అందరికీ అండగా ఉండి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రధానంగా దశ దిశ లక్ష్యాలతో మేనిఫెస్టోలో పది అంశాలను రూపొందించామని, వాటి గురించి వివరించారు. ప్రైవేట్ టీచర్లకు లెక్చరర్ లకు ఉద్యోగ భద్రత కల్పించా లన్నారు.. వ్యవసాయం రంగంలో రైతన్నకి కల్తీ లేని విత్తనాలు అందించి 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ పథకం అందించాలని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి 5000 రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘటిత అసంఘటిత కార్మికులకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ లక్ష్మణాచారి పాల్గొన్నారు.

## జన దేవుడు డాక్టర్ జాన్ డేవిడ్ : ఎం.రాధాకృష్ణ



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట ను దేశంలోనే అత్యుత్తమ సేవా కేంద్రంగా మార్చిన జన దేవుడు డాక్టర్ జాన్ డేవిడ్ ని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ ఎం రాధాకృష్ణ అన్నారు. డాక్టర్ జాన్ డేవిడ్ 94వ జయంతి సందర్భంగా గురువారం చిలకలూరిపేట పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా గల జాన్ డేవిడ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా జయంతి జేజేలు పలికారు. సమాజానికి దూరంగా విసిరివేయబడ్డ కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం కోస్తా జిల్లాలలో మొట్టమొదటగా మన చిలకలూరిపేట ప్రాంతంలోని చెంగిస్ ఖాన్ పేటలో వైద్యశాల నిర్మించి వారిని అక్కున చేర్చుకొని ఆదరించి వైద్య సేవలు అందించిన మహోన్నత మానవ వాది జాన్ డేవిడ్ ని అన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చుడం కోసం దివంగత మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు సోమేపల్లి సాంబయ్య తో కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి జర్మనీ దేశస్తులైన హెచ్ హెచ్ డైక్ మెన్ ద్వారా కోట్లాది రూపాయలు ప్రజా విరాళం చెల్లించి ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు జాన్ డేవిడ్ ని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు యడ్లపాడు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లెపు సుబ్బారావు, చిలకలూరిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాం బాబు,యంవిశ్వేశ్వరరావు మంగళగిరి శ్రీనివాసరావు పల్లె పోగు రాజు, జి.శ్రీనివాస రావు, దండా శ్రీరామ మూర్తి, నాగండ్ల భరత్ కుమార్ షేక్ ఫక్రుద్దీన్ ఇంటూరి భవాని వెంకటేష్, కోవూరు రాజా, యస్. అంతర్వేది, షేక్ సుబాని పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని ఈపూరు శాఖ గ్రంథాలయంలో నిర్వాహకులు జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకలో భాగంగా తొలత శ్రీనివాసరావు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంతో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఆయన మాట్లాడుతూ బోయవానిగా జన్మించి, మహర్షిగా పరివర్తన చెందిన రత్నాకరుడ న్నారు. లోకంలో రామాయణం ఆధారంగా ధర్మ పాపన గావించి శ్రీ రాముని లోకాంత పురుషునిగా చిత్రించిన మహర్షి వాల్మీకి అని, బలముున్నవాడు గొప్పోడయితే వాలిని మించిన బలవంతుడు లేడు అని, చదువుకున్నవాడే గొప్ప వాడయితే రావణుని మించిన పండితుడు లేడు అని, గుణమున్నవాడు కాబట్టే రాముడు గొప్పోడయ్యాడని, నీగొప్పతనాన్ని నిర్ణయించేది నీ గుణం మాత్రమే అని వాల్మీకి మహర్షి అని ఆయన గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లెలు అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలంలోని చిన్నతురకపాలెం, చింతలపాలెం, గోనెపూడి, గురువాయపాలెం గ్రామాలలో గురువారం సాయంత్రం పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పలు అభివృద్ధి పనులకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో అభివృద్ధి పండుగ సంబరం జరుగుతుందన్నారు. ఐదేళ్ల తర్వాత పల్లెల్లో పండుగ వాతావరణం కనిపిస్తుందని చెప్పారు. ప్రజా సంక్షేమం అభివృద్ధే ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గ్రామాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైన్లు, తాగునీటికి ప్రాధాన్యతనిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండలం కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణ మున్సిపల్ కమిషనర్ హరి బాబును కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజ రమేష్. గురువారంపురుషోత్తపట్నం 31 వ వార్డులోని పలు సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కలిసి వినతి పత్రం అందజేసిన తోటరాజ రమేష్. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో గల స్మశాన వాటిక అధ్వాన పరిస్థితిలో ఉన్నదని వెంటనే ఈ స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేయవలసిందిగా, పింఢ ప్రధాన కార్యక్రమాలు చేసుకొనుటకు ఒక షెడ్డును, నీటి కొరకు బోరింగ్ ను, స్మశాన వాటిక కు వెళ్ళు దారిని బాగు చేసి సీసీ రోడ్డు నిర్మించ వలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తమ పట్టణ గ్రామ ప్రజలు, జనసేన పార్టీ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారణకు పటిష్ట చర్యలు : ఎస్పీ



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నాడు చిలకలూరి పేట నియోజక వర్గంలో పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు , డి ఎస్ పి నాగేశ్వరరావు, అర్బన్ రూరల్ సిఐ లు రమేష్ బాబు, సుబ్బా నాయుడు లతో కలసి ప్రమాదాలు సంభవించే ప్రాంతాలైనా పట్టణంలోని ఏ ఎం జి చెక్ పోస్టు, ఆర్టీసీ బస్టాండ్, అడ్డరోడ్డు, కొండ్రుపాడు , నరసరావుపేట సెంటర్, పసుమర్రు, కావూరు, లింగంగుంట్ల, బొప్పూడి సమీపంలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెబుతూనే వాహన దార్లు, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలని వారితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేయ వలసిందిగా ఎస్పి సిఐ లను ఆదేశించారు. మద్యం తాగి నిర్లక్ష్యం గా వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి సిఐ బండారు సురేష్ బాబు, అర్బన్ , రూరల్ ఎస్ ఐలు తదితర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వాల్మీకి బోయలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వాల్మీకి బోయలకు న్యాయం చేసిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం మాత్రమేనని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎన్నికలకు ముందు పార్టీ యువనేత, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించ చడమే అందుకు నిదర్శనమన్నారు. వారి చిరకాల డిమాండ్ అయిన రిజర్వేషన్ల అంశం పైనా తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వపరంగా గత ప్రభుత్వంలోనే సానుకూల నిర్ణయం తీసుకున్నా మన్నారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు నివాళు లర్పించారు. వినుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జయంతి వేడుకల్లో మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి చేసిన సేవలు ఎప్పటికీ మరిచి పోలేమని, శ్రీరాముడి దివ్య చరితను రచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. యువత మహర్షి స్ఫూర్తితో జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. స్వగుణ ధర్మంతో బోయవాడిగా పుట్టి మహర్షిగా రూపాంతరం చెందడమే కాకుండా ఆదికవిగా గౌరవించబడ్డారని వివరించారు. ఇక వారిని ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్‌కు సంబంధించి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సుముఖంగా ఉందన్నారు. అందుకోసం 2017లోనే వాల్మీకి, బోయలను ఎస్టీలో చేరుస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిన విషయం గుర్తు చేశారు. ఆ సందర్భంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో రాష్ట్రాల్లో వాల్మీకి, బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారని, దశాబ్దాల డిమాండ్‌కు తాము మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారన్నారు. షెడ్యూల్ తెగలకు ఇబ్బంది లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని అప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఉమ్మడి జిల్లాల కన్వీనర్ నిశ్శంకర శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ ఆయూబ్ ఖాన్, నాయకులు పల్లమీసాల దాసయ్య, పీవీ సురేష్ బాబు, మాదాల కృష్ణ, వల్లూరి మురళీకృష్ణ, మందా వెంకట్రావు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం



**రెంటచింతల మేజర్ న్యూస్ :** మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఏపీటీడబ్ల్యూఆర్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఎస్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి కార్యక్రమంలో పలువురు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కన్నెగంటి హనుమంతు ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ జగదానందకారకుడు, సకల గుణాభిరాముడు, ధర్మతేజోమయ శ్రీరామచంద్రుని దివ్య చరిత్ర రామాయణ కావ్యం, శ్రీరామ నామ మాధుర్యాన్ని మనకు అందించి శ్రీరాముని కీర్తి పరిమళాలను ముల్లోకాలలో గుబాళింపజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి చిరస్మరణీయుడు అన్నారు. ఓ మనిషి నైతిక జీవితం ఎలా గడపాలో మార్గనిర్దేశం చేసే మానవ ధర్మాలు అన్నింటినీ రామాయణ కావ్యంలో వాల్మీకి చక్కగా విశదపరిచారన్నారు. తన కావ్య రచనలో విలువైన సత్యాలను పొందుపరిచిన రామాయణ కావ్యాన్ని అందరూ చదివి అందులోని నీతిని అవలోకనం చేసుకుని కొంతయినా ఆచరించగలిగితే అదే మహాకవికి నిజమైన నివాళియని పేర్కొన్నారు. ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు గోరంట్ల లింగయ్య మాట్లాడుతూ ఆధునిక సమాజంలో నిత్యం మనం ఉపయోగించే కార్యనిర్వహణ కౌశలం, వ్యూహ రచనా నిర్మాణం మొదలైన వాటికి రామాయణ రచన నిధి వంటిదని అన్నారు. భారతీయ సంస్కృతి, సాహిత్యానికి వాల్మీకి చేసిన సేవలు వెనలేనివని కొనియాడారు. ప్రిన్సిపల్ మోహన్ మాట్లాడుతూ మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించిన వాల్మీకి అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడన్నారు. ఆధ్యాత్మికతకు వాల్మీకి మహర్షి చేసిన సేవలను ప్రతిబింబించే రామాయణ కావ్యం రచించి శ్రీరాముడి జీవితాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచేలా చేసిన మహర్షి వాల్మీకి భారతీయ సమాజానికి జ్ఞాన నిధి అన్నారు. కార్యక్రమంలో భాగ్యమేరీ, సర్తాజ్ బేగం, కృష్ణ నాయక్ పలువురు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు చిలకలూరిపేటలో మెగా జాబ్ మేళా : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజకవర్గం అన్నపరిధిలోని నిరుద్యోగులు, యువత కోసం ఈ నెల 19వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రకటించారు మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో అక్టోబరు 19న ఉదయం 9 గంటలకు మెగా ఉద్యోగ మేళాను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకట న విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి నిరుద్యోగ యువతీయువకులు, 2016–2024 మధ్య ఉత్తీర్ణులైన వారందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉద్యోగం కావాలని అడుగుతున్న యువకుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని, అందుకనే వారికోసం ఈ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పదో తరగతి ఉత్తీర్ణులైనా, ఫెయిలైనా, ఐటీఐ డిప్లొమా గానీ ఇంటర్ పూర్తయిన వారితో పాటు డిగ్రీ బీటెక్, ఎంటెక్, పీజీలు, ఫార్మా చదివిన వారంతా ఈ ఉద్యోగ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. ఈ ఉద్యోగ మేళాను అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 30కి పైగా కంపెనీలు 1000కి ఆఫర్లతో ఈ జాబ్‌మేళాకు హాజరవుతున్నాయని తెలిపారు.



# ప్రజారోగ్యాన్ని పరిరక్షించండి : ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** కురుస్తున్న వర్షాలతో అసలే అంతంత మాత్రంగా ఉన్న ప్రజారోగ్యం మరింతగా దిగజారే పరిస్థితి ఉందని, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో పలు చోట్ల సీజనల్ వ్యాధులు విజృంభించాయని, డయేరియా, డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. పల్నాడు జిల్లాలోనూ ఇటీవల డయేరియా విజృంభించిందని, స్వయాన మున్సిపల్ శాఖ మంత్రి పర్యటించినా కట్టడి కాలేదన్నారు. కూలీ నాలీ చేసుకొనే ప్రజలు చిన్నపాటి అనారోగ్యం సంభవించినా ఆ ప్రభావం కుటుంబంపై పడుతుందన్న విషయాన్ని పాలకులు గమనించా లన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలు అంటు వ్యాధుల భారిన పడకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు ఆసుపత్రులు, పీహెచ్‌సీలలో మందుల కొరత రాకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా గ్రా మీణ ప్రాంతా లతో పాటు పట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున చెత్తాచెదారం పేరుకుపో కుండా చూడాలన్నారు. ఎడతెరిపి లేకుండా



కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు మరింత త్వరగా వ్యాపించే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆస్పత్రుల్లో రోజువారీ ఓపీ పెరుగుతుండగా వారిలో సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్నావారి సంఖ్య అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధులు విజృబిస్తున్న ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులను నిర్వహింపచేయాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సుభాని డిమాండ్ చేశారు. వ్యాధులు దరిచేరక ముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని కోరారు.

# వైకాపా- కూటమి పాలనకు మధ్య తేడా అభివృద్ధే చెబుతుంది : ఎమ్మెల్యే జీవీ

**ఏనుగుపాలెం, పిట్టంబండలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ శంకుస్థాపన**





**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైకాపా – కూటమి ప్రభుత్వాల మధ్య తేడా ఏమిటో నాలుగు నెలలుగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే చెబుతున్నాయని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రోడ్ల విషయంలో, పల్లెల అభివృద్ధి విషయంలో అయిదేళ్లుగా ఏం జరిగిందని ప్రజలే బేరీజు వేసుకుంటారన్నారని, గుంతలు పడిన రోడ్లలో జనం ప్రాణాలు పోతున్నా తట్టెడు మట్టివేయని జగన్ వస్తూనే వేల కిలోమీటర్ల మేర రోడ్ల దిశ మారుస్తున్న చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజల గమనిస్తున్నారని, ఏ ఊరికి వెళ్లినా అదే చర్చ కనిపిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. వినుకొండ మండలం ఏనుగుపాలెం, పిట్టంబండలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ శంకుస్థాపన చేశారు. ఏనుగుపాలెంలో రూ.14 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏనుగుపాలెంలో రూ.14 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి పనులు చేపట్టామన్నారు. గతంలో ఎప్పుడైనా ఈవిధంగా జరిగిందా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని, ఆనాడు జగన్‌రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. 25వేల గోకులాలు, ఈ విధంగా అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. దీని వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. సీ సోదరుల కోసం కూడా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, ఎన్నికల్లో హామీఇచ్చిన మేరకు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురాబోతున్నారని తెలిపారు. వారిపై దాడులు, అఘాయిత్యాలు, వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, ఆర్నెళ్ల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్షలు పడేలా రక్షణచట్టం తెస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాం, సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. పతి ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలనే వినూత్న కార్యక్రమంతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేయాలని చంద్రన్న సంకల్పం చేశారన్నారు. 2024 నాటికి ఏపీని ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, ప్రపంచంలోనే ఏపీకి గొప్ప గుర్తింపు తీసుకురావాలని, స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. 7 జాతీయ రహదారులకు రూ.6,280 కోట్లు ఇచ్చిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల మరమ్మత్తులకు సీఎం చంద్రబాబు ఇప్పటికే 600కోట్లు ఇచ్చారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్నప్పటికీ 2.30 లక్షలమంది పింఛన్లను జగన్‌రెడ్డి తొలగించారని, ఇప్పుడు ఈ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరికి పింఛన్ ఇవ్వాలని జనవరి 1 నుంచి కొత్త పింఛన్లు ఇవ్వబోతున్నారని, అర్హత ఉన్న అందరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిశంకర్ర శ్రీనివాసరావు గారు, వినుకొండ రూరల్ మండలం మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు,క్లస్టర్ ఇంచార్జ్ మద్దూకూరి రామ బ్రహ్మం,వజ్రాల కృష్ణ రెడ్డి ,మక్కెన కొండలు, మూతినేని ఏడుకొండలు, కర్నాటి వెంకట రెడ్డి, వీరగంధం ఆనంద్, మాదల చిరంజీవి, మాదల కృష్ణ, బోడేపూడి గోవిందరాజులు, కానాల వెంకటేశ్వర రెడ్డి,ఎర్రంరెడ్డి అంజిరెడ్డి, రామినేని రామాంజనేయులు, గ్రామ నాయకులు కార్యకర్తలు, డ్వామా పీడీ సిద్ది లింగ మూర్తి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ కార్యాలయంలో ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** నారాయణపురంలోని యుటిఎఫ్ కార్యాలయంలో కృష్ణా , గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం ఓటర్ నమోదు సెంటర్‌ని యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి.వి.శ్రీనివాసరావు, జి.శాంతారావులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వట్టేపు నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హత కలిగిన వారందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాజారావు, ప్రధాన కార్యదర్శి టి.ఆనంద్ కుమార్, సహధ్యక్షులు నాగుల్‌మీరా, అదనపు ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మస్తాన్ వలి, కొండలు, మోజేష్, సాగర్ బాబు, సీతా రామిరెడ్డి తదిరులు పాల్గొన్నారు .

## ఉపాధి హామీ నిధులతో "పల్లె పండుగ"కు దోహదం : ఎండీఓ



**మాచవరం, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీడీవో పి శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని కొత్త గణేష్ పాడు, శ్రీ రుక్మిణి పురం, నాగేశ్వర పురం తండా, గ్రామాలలో "పల్లె పండుగ" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "పల్లె పండుగ" వారోత్సవాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మాచవరం మండలంలో ఎంపీ తండాకు, మినీ గోకలంకు రెండు లక్షల ముప్పై వేలు, కొత్త గణేషన్ పాడు 15 లక్షలు, శ్రీ రుక్మీ పరమునకు హార్టికల్చర్ కు 2 లక్షలుమంజూరైన అభివృద్ధి నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ఆయన ప్రారంభించారు. కొత్త గణేష్ పాడు సర్పంచి పి నరసింహారావు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో ఇక గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఇన్ఛార్జి సర్పంచ్ పళ్ళ నరేంద్ర మాట్లాడుతూ పల్లె పండగలతో గ్రామాలలో సీ.సి. రోడ్లు వేయటం జరుగుతందని అన్నారు.ఈ కార్యక్రమం లో నాగేశ్వరరావు తండా సర్పంచ్ ఆర్ సుశీల భాయ్, పి.ఆర్. ఎ.ఈ. నాగేశ్వరావు, ఈ.ఓ.ఆర్డి. డి.వెంగళరావు, ఏ.పి.ఓ జే.వెంకటేశ్వర్లు, మాచవరం మండల వైస్ ఎంపీపీ చండ్లగుండ్ల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ చల్లగుండ్ల బిక్షమయ్య, టిడిపి నాయకులు, జనసేన నాయకులు,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ హనుమంతు నాయక్, ,పంచాయతీ కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయిలు అరెస్ట్



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** ఇటీవల పట్టణంలోని రంగా కాలనీకి చెందిన ఓ మహిళపై హత్యాయత్నం చేసిన ఘటనలో ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు సత్తెనపల్లి డిఎస్పి ఎం.హనుమంతరావు తెలిపారు. గురువారం పట్టణ సిఐ బ్రహ్మయ్య, ఎస్సై సంధ్య రాణిలతో కలిసి డిఎస్పీ హనుమంతరావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని రంగా కాలనీలో నివాసముంటున్న రావినూతల కరుణ (55) కుమార్తె భారతి పట్టణంలోని శాలివాహన నగర్ కు చెందిన పాలమాను పూర్ణచంద్రరావు (27) అనే వ్యక్తితో పరిచయం పెంచుకొని గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. మధ్యలో వారిద్దరి మధ్య విభేదాలు రావడం, భారతిని పూర్ణచంద్రరావు శారీరకంగా హింసించటం జరిగిందని భారతి తల్లి కరుణ పూర్ణచంద్రరావును మందలించింది. అది మనసులో పెట్టుకొని ఐదు నెలల క్రితం కరుణపై పూర్ణచంద్రరావు ఇనప రాడ్డుతో దాడి చేసి గాయపరిచాడు. పూర్ణచంద్రరావు హింసను తట్టుకోలేక భారతి తన చిన్న కుమార్తెను తీసుకొని ఇంటికి నుంచి వెళ్ళిపోయింది. భారతి ఎక్కడికి వెళ్లిందో చెప్పాలని తల్లి కరుణను పూర్ణచంద్రరావు గట్టిగా అడిగాడు. ఆమె తనకు తెలియదని చెప్పడంతో పూర్ణచంద్రరావు అక్టోబర్ 14, 2024 తేదీన మద్యం సేవించి తనతోపాటు పల్లపు అంకమ్మరావు అనే మరొక వ్యక్తిని తీసుకుని కరుణపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్ర గాయాల పాలైన కరుణ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుంది. బాధితురాలు కరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్పీ ఆదేశాలతో ముద్దాయిలు ఇరువురిని అరెస్టు చేశామని,పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నామని డిఎస్పి హనుమంతరావు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ముద్దాయి పూర్ణచంద్రరావుకు క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ ఉండటంతో అతనిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని వెల్లడించారు.

## డాక్టర్ జాన్ డేవిడ్ సేవలు ఆదర్శనీయం : మహంతి



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : కులాలకు , మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ జాన్ డేవిడ్ ఆదర్శనీయు డని ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి, ఫార్ కార్నర్స్ డైరెక్టర్ జెస్సీఎస్ బర్నాబాసులు అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని ఏఎంజి, ఫార్ కార్నర్స్, వేద సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో పాటు ఆయా సంస్థల కు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు ఉదయం ఆయన సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . గుండయ్య తోటలోని నిరీక్షణ ప్రార్థన మందిరం, ఏ ఎం జి ప్రాంగణాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాల కు చెందిన పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో విద్యాసంస్థలను డాక్టర్ జాన్ డేవిడ్ స్థాపించి వేలాదిమందికి ఉచిత విద్య అందించారన్నారు . చిలకలూరిపేట వాసుల దాహార్తిని తీర్చేందుకు భూరి విరాళాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డేవిడ్ అన్నారు. కుష్టు, క్షయ తదితర వ్యాధిగ్రస్తుల అభ్యున్నతికి ఆయన చేసే కృషి మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బోర్డు సభ్యులు డాక్టర్ జాన్ సుల్తన్, సాంబయ్య , మోజెస్, పీటర్, ప్రసన్న, సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య పనులు సక్రమంగా చేయండి : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక రావిపాడు రోడ్డుతో పాటు పట్టణంలోని కొన్ని ప్రాంతాల వీధులలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురు వారం పర్యటించి పారిశుద్ధ పనులను పరిశీలించారు. రావిపాడు రోడ్డులో మురుగునీటి కాలువలను పరిశీలించారు. వివిధ కూడళ్లలో చెత్త పేరుకుపోవటాన్ని చూసిన ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జస్వంత్రావును ఆదేశించారు. గాంధీ పార్క్ వద్ద దగ్గరుండి కార్మికులతో చెత్త తీయించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ మేస్త్రీలు పారిశుధ్య పనులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పట్టణంలో పన్నులు చెల్లించే ప్రజలకు సక్రమంగా సేవలు అందించడంలో బాధ్యతగా వుండాలని పారిశుధ్య సిబ్బందికి తెలిపారు. నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని ఆదేశించారు. అలాగే పట్టణంలో ఉన్న పార్కులు పరిశుభ్రతతో ఉంచాలని అధికారులకు సూచించారు. నరసరావుపేట పట్టణ పరిశుభ్రతకు మనమందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది వున్నారు.

## చెన్నాయపాలెంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో గురువారం ఘనంగి నిర్వహించారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి మహర్షి వాల్మీకి సేవా సంఘం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మండల మంగమ్మ పెదరామకోటయ్య మాట్లాడుతూ జగదానందకారకుడు, సకల గుణాభి రాముడు, ధర్మతేజోమయి శ్రీరామచంద్రుని దివ్య చరిత్ర రామాయణ కావ్యం, శ్రీరామ నామ మాధుర్యాన్ని మనకు అందించి శ్రీరాముని కీర్తి పరిమళాలను ముల్లోకాలలో గుబాళింపజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి చిరస్మరణీయుడు అన్నారు. ఆధునిక సమాజంలో నిత్యం మనం ఉపయోగించే కార్యనిర్వహణ కౌశలం, వ్యూహ రచనా నిర్మాణం మొదలైన వాటికి రామాయణ రచన నిధి వంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ జిల్లా అధ్యక్షులు ముప్పన వెంకటేశ్వర్లు, మండ్ల నాగభూషణం, లక్ష్మీనారాయణ, ఆది కేశవ, సైదులు, సీతారామయ్య, మాచవరం సొసైటీ మాజీ అధ్యక్షులు వట్టే రామిరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామసభలు



**నూజండ్ల, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో నేటి నుంచి 30వ తేదీ వరకు గ్రామ సభలు జరుగుతాయని తహశీల్దార్ రమేష్ కుమార్ వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో రీ సర్వే జరిగిన గ్రామముల పరిధిలోని పట్టాదారుల నుండిసంబంధించి అడంగల్‌లో మార్పులు, చేర్పులు, సర్వే సంబంధిత అర్జీలు పట్టాదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. గ్రామ సభలు సద్వినియోగం చేసుకొని రీ సర్వేలో తలెత్తిన సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గ్రామ సభల నిర్వహణపై గురువారం రెవిన్యూ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, గ్రామ సభలు జరుపుటకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## మంచినీళ్ల ట్యాంక్ ప్రారంభం



**తాడికొండ, మేజర్ న్యూస్ :** బడేపురం గ్రామంలో గరువులు ఏరియాలో పేద ప్రజలకు నీటి వసతి లేకపోవడంతో పనులకు పోయి వచ్చి నీటి కోసం చాలా ఇబ్బందులు పడటం వలన స్థానిక నాయకులు తెలుసుకొని దాత నీలాద్రి వెంకటేశ్వరరావు సహకారంతో ట్యాంకులు నిర్మించి నీటి వసతి కల్పించి ఈ రోజున ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు, జనసేన నాయకులు తాయి కాంతి కిరణ్, కాలిశెట్టి రాజీవ్, మోహన్రావు, ఏసుబాబు, పందేటి వెంకటేశ్వర్లు, పరిసపోగు సామేలు, పరిషపోగు శ్రీను, పొట్లూరి కృష్ణవేణి, లక్ష్మీనారాయణ, మన్నె రమేష్, గాలి రమేష్, మన్నె వెంకటేశ్వర్లు, పాలడుగు సురేషు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హరికథ గానం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజు స్వామి కళావేదికపై శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం 46వ వార్షికోత్సవాలు, వాగ్గేయకారుల సంగీత మహోత్సవాల సందర్భంగా గురువారం జరిగిన ముత్తుస్వామి దీక్షితా ర్ జీవిత చరిత్ర హరికథ గానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రముఖ హరికథ భాగవతార్ ముప్పవరపు సింహాచల భాగవత హరికథ గానాన్ని నిర్వహించారు వయోలిన్ పై పాలపర్తి నాగేశ్వరరావు మృదంగంపై కే అనిల్ కుమార్ వాయిద్య సహకారాన్ని అందించారు. సంస్థ కార్యదర్శి వ ల్లూరు కృష్ణ కిషోర్, ఉపాధ్యక్షులు ఎస్ గిరిజన శంకర్ వై రాజ్యలక్ష్మి వణితేజ తదితరులు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించారు.

## పట్టాభిపురం రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షలు



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు పట్టాభిపురం రోడ్డులో రఘురాం పిల్లల హాస్పిటల్ వద్ద నాలుగు రోడ్ల కూడల్లో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగావుంది. వాహనాల రాకపోకలు ఎక్కువ పెరిగినందున అక్కడ టర్న్ తీసుకొనే క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలను నివారించుటకు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ పర్యవేక్షణలో ప్రణాళిక రూపొందించినట్లు వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్య తెలిపారు. సదరు కూడలిని తాత్కాలికంగా బారికేడ్లతో మూసివేశామన్నారు. గుజ్జనగుళ్ళ వైపు వెళ్ళే వాహనదారులు మహాత్మ గాంధీ బొమ్మ వద్ద, పట్టాభిపురం బ్రిడ్జి వైపు వెళు వారు డీఆర్ ఏం ఆఫీసు వద్ద.. యు టర్న్ తీసుకొని వెళ్ళాలని ట్రాఫిక్ సిఐ తెలిపారు. గుంటూరు ప్రజలు సదరు విషయాన్ని గమనించి ట్రాఫిక్ పోలీస్ వారికి సహకరించవలేనని వెస్ట్ ట్రాఫిక్ సిఐ కోరారు.

## వాల్మీకి మహర్షి కారణజన్ముడు: బీసీ, సంఘాల నివాళి



**తెనాలి టౌన్ న్యూస్:** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని,ఆంధ్రప్రదేశ్ నవ చైతన్య బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,ఆయనను స్మరించుకుంటూ, నివాళులు అర్పించారు.పట్టణం లోని, పురపాలక సంఘ కార్యాలయం నందు గల, సంఘ కార్యాలయం లో,వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం,సంఘ అధ్యక్షులు మేడిబోయిన గంగా యాదవ్ మాట్లాడుతూ, బోయకులం లో జన్మించిన రత్నాకరుడు, వాల్మీకి గా మారి, రామాయణ మహా గ్రంధాన్ని రచించాడని, అందుచే ఆయన కారణజన్ముడన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, కందుల సాంబశివరావు గౌడ్,జనరల్ సెక్రటరీ మల్లంపల్లి భీష్మ పాములు,తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు తాడిబోయిన ప్రవీణ్ కుమార్ యాదవ్,పట్టణ అధ్యక్షులు సీహెచ్. శ్రీనివాసరావు,బుర్రా శ్రీను, ఆర్టీసీ శ్రీను, కావూరి శ్రీనివాస్, పసుపులేటి శివ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల 60 ఏళ్ల కల నెరవేర్చారు

### స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటుపై మంత్రి లోకేష్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీ నరసింహా గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. ఈ మేరకు కార్పోరేషన్ ఏర్పాటుపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో కార్పోరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్ ను మంగళగిరికి చెందిన లక్ష్మినరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలియేజేశారు. కేట్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం మంత్రిని శాలువాలతో సత్కరించారు. స్వర్ణకారుల 60 ఏళ్ల కలను మంత్రి నారా లోకేష్ నెరవేర్చారని హర్షం వ్యక్తం చేశారు. మంత్రి చొరవతో దేశంలోనే మూడో స్వర్ణకార కార్పోరేషన్ రాష్ట్రంలో ఏర్పాటుకానుంది. మంగళగిరిలో నారా లోకేష్ చేతులమీదుగా లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటైంది. ప్రతిపక్షంలో ఉండగానే స్వర్ణకారులకు అవసరమైన వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటుకు సంబంధించి అందరూ కలిసి కూర్చొని విధివిధానాలు రూపొందించాలని కోరారు. మంగళగిరిని గోల్డ్ హబ్ గా రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార



సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్, లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యులు ధనాల కోట శ్రీనివాసరావు వాసు, గుంటూరు జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు పారేపల్లి మహేష్,కందుల నాగార్జున, పడవల మహేష్ మంగళగిరి, విజయవాడకు చెందిన నాలుగు సంఘాల స్వర్ణకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పండుగలా బీజేపీ సభ్యత్వ నమోదు: కొత్తూరు వెంకట సుబ్బారావు



**గుంటూరు మేజర్ న్యూస్:** బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పండుగలా నిర్వహించ నున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైనది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సుబ్బారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం 40 రోజుల పాటు దేశ వ్యాప్తంగా తలపెట్టినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు 400 మంది జిల్లాలో ఇంటింటికి వెళ్లి ఈ పది సంవత్సరాలు ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయిస్తానని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కోస్తాంధ్ర జోన్ సభ్యత్వ ఇంచార్జి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ దేశంలో అత్యద్భుతమైన పరిపాలన అందిస్తున్నది బిజెపి పార్టీ యే అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో అట్టడుగు ప్రజానీకం సమస్యలు తెలుసుకుంటూనే సభ్యత్వ నమోదు చేయిస్తామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు పెంచి రాష్ట్రంలో జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు . ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ మాట్లాడుతూ సభ్యత్వ నమోదుకు నాలుగు రోజులే సమయం మిగిలి ఉందని, ఈ లోపు యాక్టివ్ మెంబర్షిప్ తీసుకోవాలని కోరారు. వచ్చేనెల 5 వ తేది లోపు క్రియాశీలక సభ్యత్వ నమోదు పూర్తి చేసుకుని రాష్ట్రానికి పుస్తకాలు అంద జేయవలసిందిగా కోరారు. మన సమిష్టి కుటుంబంలో కార్యకర్తలందరూ కూటమిని దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీ కార్పొరేషన్, జెడ్ పీ టీ సీ, ఎంపీటీసీ, పంచాయతీ వార్డు మెంబర్లు వరకు పార్టీ కార్యకర్తలు తమ తమ ఏరియాలో తమ స్థానాలను గుర్తుంచుకొని ప్రజా సమస్యల మీద పోరాడుతూ ఎన్నికలలో గెలవాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి సభ్యత్వ నమోదు జిల్లా ఇన్చార్జి పాలపాటి రవికుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, క్రియాశీల సభ్యత్వ ఇన్చార్జి యడ్లపాటి స్వరూపరాణి, జగ్గారపు శ్రీనివాస్, మాజీ మంత్రివర్యులు శనక్కాయల అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, నరసరావుపేట, నెల్లూరు జిల్లాల ఇన్చార్జులు కొక్కెర శ్రీనివాస్, గాజుల వెంకయ్య నాయుడు, పార్లమెంటు సంయోజక్ బీమినేని చంద్రశేఖర్, మరియు బిజెపి అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మెంబర్షిప్ ఇన్చార్జి మరియు యాక్టివ్ మెంబర్షిప్ ఇన్చార్జులు 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంకుశం సినిమా ఫస్టాఫ్ మాత్రమే జరుగుతుంది..

- **సెకండాఫ్ లో మీరు ఆశించింది చూస్తారు**
- **మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ వ్యాఖ్యలకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని పవర్ ఫుల్ ఆన్సర్**
- **పిడుగురాళ్ళలో జరిగిన సమావేశంలో ఆసక్తికర సంభాషణ**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :** "అంకుశం సినిమా ఫస్టాఫ్ మాత్రమే ప్రస్తుతం జరుగుతుందని.. సెకండాఫ్ ఇంకా ముందుందని.. రాబోయే రోజుల్లో సెకండాఫ్ లో మీరు ఆశించింది చూస్తారు.." అని మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ వ్యాఖ్యలపై స్పందిస్తూ గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణంలో ఈ ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. పిడుగురాళ్ళ పట్టణంలో ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ - 2025 ఎన్నికల ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ మాట్లాడుతూ "తనతో పాటు ప్రతి ఒక్కరూ కొడాలి నాని, వల్లభనేని వంశీలను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అంకుశం సినిమాలో రామిరెడ్డిని కొట్టినట్లు కొడతారని అనుకున్నామని.. కానీ అలా జరగలేదని.. మన సిఎం చంద్రబాబు నాయుడుది చాలా జాలి గుండె" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై



గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు వెంటనే స్పందించారు. " తాను గొడవలకు దూరంగా ఉండాలి అని మా వాళ్ళకి చెబుతుంటే.. మీరిలా రెచ్చగొట్టే విధంగా మాట్లాడితే ఎలా.." అంటూ చిరునవ్వులు చిందిస్తూ ఛలోక్తులు విసిరిన యరపతినేని.. " వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్న సమయంలో అంకుశం సినిమా చూపిస్తామని తొలుత మాట్లాడింది తానేనని.. ఇంకా సినిమా ఫస్టాఫ్ మాత్రమే జరుగుతుంది.. రానున్న రోజుల్లో సెకండాఫ్ వస్తుంది.. అందులో మీరు ఆశించింది చూస్తారు " అంటూ యరపతినేని శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణకు సమాధానం ఇచ్చారు. వీరిరువురి సంభాషణలతో సమావేశంలో పాల్గొన్న అందరిలో చిరునవ్వులు విరబూశాయి.

## సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో లెర ఇండస్ట్రియల్ విజిట్..

**పల్నాడు, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో లెర్నెట్ స్కిల్స్ సహకారంతో ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్పాళ్ళ లో 9, 10 తరగతులు చదువుతున్న ఒకేషనల్ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమంలో సుమారు 96 మంది పొందుతున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ ని గురువారం సందర్శించారు. సందర్శనలో భాగంగా ఎలక్ట్రానిక్స్ డివైసెస్ అండ్ సర్క్యూట్స్ ల్యాబ్స్ కి వెళ్లారు. ల్యాబ్ ఇన్చార్జ్ రాజేష్ సిఆర్ వో, ఫంక్షన్ జనరేటర్, అర్.పి.ఎస్. తదితర పరికరాల పనితీరు గురించి వివరించారు. అలాగే ఇస్రో ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల స్పేస్ రాకెట్ అండ్ ఐఓటి బేస్డ్ ప్రాజెక్ట్స్ ను ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కె. జగన్నాథ రావు (ఎస్ ఎ మ్యాథ్స్) , ఒకేషనల్ ఎలక్ట్రానిక్స్ టీచర్ జి.దయామణి ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

